క్లుప్తంగా

నూతన నియామకం



మాట్లాడుతున్న జిల్లా అర్చక సమైక్య సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు వీరభద్రశర్మ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం కడప జిల్లా అర్చక సమైక్య సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సంఘం గౌరవాధ్యక్షుడుగా శేషఫణి శర్మ, మహేష్ శర్మ, నాగరాజ శర్మ, వెంకటేష్ శర్మ, అధ్యక్షుడిగా జి.వీరభద్రశర్మ, ఉపాధ్యక్షులుగా రాజశేఖర శర్మ, ప్రకాశ్ శర్మ, చిదానంద రావు, కార్యదర్శులుగా నాగేశ్వరరావు, మధు శర్మ, ఉప కార్యదర్శులుగా రవికుమార్, కోశాధికారిగా కుమార స్వామి, ఉప కోశాధికారిగా వెంకటసుబ్బయ్య, సలహాదారులుగా నరేంద్రశర్మ, న్యాయ సలహాదారులు బీవీ రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చెక్కు పంపిణీ

బి.కోడూరు : మండలంలోని ఎం.నరసింహ్మపురానికి చెందిన యడవల్లి ప్రసాద్ 6 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సాంకేతిక కారణాల వలన వైఎస్సార్ బీమా అందలేదు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధికి రెఫర్ చేశారు. మంజూరైన రూ.3 లక్షల చెక్కును గురువారం మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వెంకటసుబ్బయ్యల సమక్షంలో ఎమ్మెల్యే సుధ మృతుని భార్య సుప్రజకు అందజేశారు.

దుస్తులు పంపిణీ

బి.కోడూరు : బి.కోడూరులో 170 మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. పోరుమామిళ్ళలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, చిత్తాతోమాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రతినిధి ప్రసాద్‌రెడ్డి గురువారం దుస్తులు పంపిణీ చేశారు.

రైల్వే స్టేషన్ వసతులపై ఆరా

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కల్పిస్తున్న వసతులపై రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ సీవీ జయలక్ష్మి గురువారం ఆరా తీశారు. రైల్వే స్టేషన్ మాస్టర్, ప్రయాణికులతో చర్చించి వారి ఇబ్బందులను, వసతుల గురించి తెలుసుకున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ప్రొద్దుటూరు : అభివృద్ధి, సంక్షేమంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. గురువారం 28వ వార్డులోని 30వ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం వార్డు కౌన్సిలర్ పాతకోట వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

గోపవరం : సీఎం పర్యటన సందర్భంగా చేపట్టిన పారిశుద్ధ్య పనులను గురువారం డీపీఓ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. శ్రీనివాసపురం నుండి పి.పి.కుంట వరకు నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. డీపీఓ వెంట ఈఓపీఆర్డీ హసీనా, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఐకి ఎంపిక



నాగిరెడ్డి

అట్లూరు : మండల పరిధిలోని కుమారునిపల్లి గ్రామానికి చెందిన పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి, నారాయణమ్మల రెండవ కుమారుడు పోతిరెడ్డి నాగిరెడ్డి రిజర్వుడ్ ఎస్ఐగా సెలెక్ట్ య్యాడు. నాగిరెడ్డి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈ క్రమంలో కష్టపడి చదివిన నాగిరెడ్డి (ఆర్ఎస్ఐ) రిజర్వుడ్ ఎస్ఐగా సెలెక్టు అయ్యాడు. దీంతో నాగిరెడ్డిని తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

సమ్మెకు దూరంగా ఉన్నాం

ప్రొద్దుటూరు : అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఐసీడీఎస్ ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే రాచమల్లును కలిసి వినతి పత్రం సమర్పించారు. తాము సమ్మెకు దూరంగా ఉన్నామని, తమ సమస్యలను ప్రభుత్వంతో చర్చించి మీరే పరిష్కరించాలని కోరారు.

అటవీ అధికారుల జీప్‌ను ఢీ కొన్న ట్రాక్టర్

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని నంగనూరుపల్లెలో అటవీ అధికారుల జీప్‌ను ఇసుక ట్రాక్టర్ ఢీ కొంది. అటవీ అధికారులు తెలిపిన మేరకు.. నంగనూరుపల్లె సమీపంలోని పెన్నార్ బ్లాక్ వద్ద ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం రావడంతో గురువారం ఉదయం బీట్ ఆఫీసర్ రాజేష్‌తో పాటు కొందరు సిబ్బంది జీపులో సంఘటనా స్థలానికి వెళ్లారు. గ్రామంలోకి వెళ్లగానే ఎదురుగా ఒక ఇసుక ట్రాక్టర్ వస్తుండటంతో ఆపమని అధికారులు చెయ్యెత్తారు. డ్రైవర్ మంజునాథ్ ట్రాక్టర్‌ను ఆపే క్రమంలో ఎదురుగా ఉన్న అటవీ అధికారుల జీప్‌ను ఢీ కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు..



ప్రొద్దుటూరు : అవయవదానం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ప్రొద్దుటూరు క్రైం : ప్రభుత్వం ఉచితంగా అందచేసిన ట్రై సైకిళ్లు, బ్యాటరీ వాహనాల్లో కూర్చున్న దివ్యాంగులు

దివ్యాంగులకు చేయూత

ప్రొద్దుటూరు క్రైం : సంపూర్ణ విశ్వాసంతో జీవితంతో పోరాటం చేస్తున్న దివ్యాంగులు గొప్పవారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 474 మందికి రూ. 60 లక్షల విలువైన ట్రై సైకిళ్లు, బ్యాటరీతో నడిచే సైకిళ్లు, వినికిడి యంత్రాలతో పాటు ఇతర పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తన సంపదలో కొంత మొత్తాన్ని ఖర్చు చేయడానికి ఒక మంచి కార్యక్రమంతో త్వరలో మీ ముందుకు వస్తానని అన్నారు.

- మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య, దివ్యాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిశోర్, పార్టీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, పట్టణాధ్యక్షుడు కామిశెట్టి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

రాజుపాళెం : మండలంలోని వాసుదేవపురంలో సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండారెడ్డి, ఇరగంరెడ్డి నారాయణరెడ్డి, శివ, మోహన్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

- పర్లపాడు గ్రామ ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేసి, మిఠాయి పంచారు. వెల్లాలలో నాయకులు విజయ్, రవి, సత్యబాబు, సుదర్శన్, ప్రశాంత్, సుగణపాల్ తదితరులు స్వీట్లను పంపిణీ చేశారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక కొర్రపాడు రోడ్డులోని కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 800 మందికి అన్నదానం చేశారు. మైదుకూరు రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేశారు. కొత్తపల్లె పంచాయతీ 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అవయవ దానం మహాదానం

ప్రొద్దుటూరు క్రైం : అవయవ దానం మహాదానమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ మైదానంలో గురువారం అవయదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొదట ఎమ్మెల్యే రాచమల్లు అవయవ దానం కోసం రిజిష్టర్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ బతికున్నప్పుడే కాకుండా చనిపోతూ కూడా మరో నలుగురికి ప్రాణం పోయడం అనేది అవయవ దానం ద్వారా మనిషికే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం కోసం రిజిష్టర్ చేయించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అవయవ దానం చేయడం కోసం రిజిష్టర్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, పార్టీ నాయకులు పాతకోట బలరాంరెడ్డి,



ప్రొద్దుటూరు క్రైం : రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, నాయకులు

అక్రమ్, చాంద్‌బాషా, జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించింది నాడు వైఎస్.. నేడు జగన్

ప్రొద్దుటూరు : పేద ప్రజలకు ఇళ్లు నిర్మించింది నాడు వైఎస్ఆర్ , నేడు ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. రామేశ్వరం జగనన్న కాలనీలో సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని 1000 ఇళ్లలో గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఇళ్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ జగన్ పుట్టినరోజు సందర్భంగా రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసినట్లు తెలిపారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా పేదలు ఇళ్లలో చేరడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించకపోవడం విచారకరమని తెలిపారు. ప్రస్తుతం రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం జగనన్న కాలనీల్లో 17వేల ఇళ్లు నిర్మిస్తున్నామని, తొలి విడతగా ప్రస్తుతం 1000 ఇళ్లను ప్రారంభించామన్నారు.



రాజుపాళెం : వాసుదేవపురంలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు

- కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమున్నిపల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు పాతకోట వంశీధర్‌రెడ్డి, పిట్టా బాలాజీ, కమాల్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షులు కోనేటి సునంద, కామిశెట్టి బాబు, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, పట్టణ సచివాలయ కన్వీనర్లు కాకర్ల నాగశేషారెడ్డి, పోసా భాస్కర్, తొగటవీరక్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మళ్ల పద్మావతి, కొండా ధనలక్ష్మి, పార్వతి, హౌసింగ్ ఈఈ రాజారాత్నం, డీఈ గురుప్రసాద్, ఏఈలు వెంకటేశ్వర్లు, జ్యోతి, కేఎల్ సుబ్రహ్మణ్యం, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటి నుంచో మార్కెట్ నిర్మించాలనుకున్నా..

శివాలయం ఎదురుగా ఉన్న పాత మార్కెట్‌ను చూసి పట్టణ ప్రజల కోసం అధునాతన రీతిలో మార్కెట్ నిర్మించాలని ఎప్పటి నుంచో తాను అనుకున్నానని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.53 కోట్లతో నిర్మిస్తున్న కొత్త మార్కెట్‌లో ప్రవేశాలు కల్పించేందుకు 350 మంది వ్యాపారులకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

- కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కమిషనర్ వెంకటరమణయ్య, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వలీబాషా, గౌరవాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఖాసీం, వర్కింగ్ ప్రెసిడెంట్ టీసీ దాదాపీర్ పాల్గొన్నారు.
- మండల పరిధిలోని కల్లూరులో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ నరేంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బయ్య యాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. ప్రొద్దుటూరులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 13వ వార్డు కౌన్సిలర్ సికిలిగిరి ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అన్వర్ హాల్ సమీపంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముందుగా వైఎస్ విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం 1500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సోదరుడు ఆర్.ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెల్లాల భాస్కర్, పొట్టు లక్ష్మీరెడ్డి, కల్లూరు ప్రసాద్ రెడ్డి, గంటసాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

బద్వేలు..

పోరుమామిళ్ల : పట్టణంలోని బ్లెస్ట్ బ్రెయాన్స్ అనాథాశ్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు గిరిప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ మహబూబ్ పీరా, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే..

- ప్రజలకు ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జున రెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ప్రధాన రహదారిలోని వైఎస్ విగ్రహం వద్ద భారీ స్థాయిలో నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సియం బాష, మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అట్లూరు : సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అట్లూరు కస్తూర్బా పాఠశాలలో కేక్ కట్ చేసి 300 మంది విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మణ్యం మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మణ్యం వెంకటరెడ్డి, అట్లూరు సర్పంచు యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలసపాడు : వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ యాదవ్, కొండా దామోదర్‌రెడ్డి, ఎస్.లక్ష్మీకాంత్‌రెడ్డి, సింగరయ్య, టూరిజం డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, బాష, వెంకటేశ్వర్‌రెడ్డి, పీరావలి, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. సీఎం జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. స్థానిక తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నాగంసుబ్బారెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెవులవెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ పరిధిలో..

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బయనపల్లెలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.రామసుబ్బారెడ్డి, పెద్ద పోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వేణుగోపాల్, క్రిష్టారెడ్డి, జయరామిరెడ్డి, కుప్పాలరమణ, నాగరాజు, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపవరం : మండలంలోని పి.పి.కుంటలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు నరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవిచంద్రారెడ్డి, హరికృష్ణారెడ్డి, వెంకటేష్, వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ తిరుపాలు, మాజీ సర్పంచ్ గుమ్మడి పాల్గొన్నారు.

బి.కోడూరు : బి.కోడూరులో మాజీ సర్పంచ్ బసిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ దావీదు, ఎంపీటీసీ రామకోటి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబయ్య, రాజశేఖర్, లక్ష్మీనరసారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డిలు హాజరై వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బి.కోడూరు : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గోపవరం : పి.పి.కుంటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



కాశినాయన : నరసాపురంలో కేక్ కట్ చేస్తున్న హనుమంతరెడ్డి, అభిమానులు



కలసపాడు : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అట్లూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



పోరుమామిళ్ల : కేక్ కట్ చేస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

మైదుకూరు..



మైదుకూరు : భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, శెట్టిపల్లె నాగిరెడ్డి, తిరుపాల్ రెడ్డి



చాపాడు : చాపాడులో వైఎస్ విగ్రహం వద్ద సీఎం జగన్ జన్మదిన వేడుకలు



బ్రహ్మంగారిమఠం : వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



దువ్వూరు : విద్యార్థినికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : మైదుకూరులో గురువారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి శెట్టిపల్లె నాగిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి సీఎం జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేశారు.

- స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరంలో ముందుగా శెట్టిపల్లె నాగిరెడ్డి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం వంద మంది రక్తదానం చేయగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తిరుపాల్ రెడ్డి వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

- పట్టణంలోని ఎస్ఎల్ఆర్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ మూలె రామ అనిల్ కుమార్‌రెడ్డి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు.
- మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర కేక్ కట్ చేశారు. మహిళా ఉద్యోగులకు, కార్మికులకు చీరెలను పంపిణీ చేశారు.

- మైదుకూరులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు.

చాపాడు : చాపాడులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మయ్యల ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ విగ్రహం వద్ద సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

- ఖాదర్‌పల్లె గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు బొలెరో బాషా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వెదురూరులో మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు.



ఖాజీపేట : బస్టాండ్ కూడలిలో కేక్ కట్‌చేస్తున్న గంగాధర్‌రెడ్డి, అబుబకర్ సిద్దిక్

బ్రహ్మంగారిమఠం : సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డిల ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. లింగాలదిన్నెపల్లె దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బ్రహ్మంగారిమఠంలోని నిరుపేద వృద్ధులు 150 మందికి దుప్పట్లు, రూ. 100 నగదు, పండ్లు పంపిణీ చేశారు.

దువ్వూరు : దువ్వూరు మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కేక్ కట్ చేశారు. పుల్లారెడ్డిపేట కస్తూర్బా పాఠశాలలో జగన్ చిత్రపటానికి విద్యార్థినులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు పాల్గొన్నారు.

ఖాజీపేట : బస్టాండ్ కూడలిలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్ ఆధ్వర్యంలో పెద్ద కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అగ్రహారం సొసైటీలో సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, చెన్నముక్కపల్లె సర్పంచ్ చంద్రశేఖర్‌లు కేక్ కట్ చేశారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే సుధ

గోపవరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపవరం, రాచాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొన్నారు. 323 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.

కలసపాడు : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 39 మంది విద్యార్థులకు మాజీ ఎంపీపీ సూదా రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుదర్శన్, జేసీఎస్ కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డిల చేతులమీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

చాపాడు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సర్పంచ్ మహబూబ్ బీ, ఎంఈఓలు రవిశంకర్, వంశీకృష్ణలు విద్యార్థినిలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నరసాపురం, కోడిగుడ్లపాడు, రెడ్డికొట్టాల, గొంటువారిపల్లె పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు ఎంఈఓ నిర్మల ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

మైదుకూరు : ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు గేమ్స్‌లో జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఇటీవల జంప్ రోప్ అంతర్జాతీయ పోటీలో పాల్గొనేందుకు ఎంపికైన పాఠశాల విద్యార్థి మహమ్మద్ బాషాకు రూ.50 వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అందజేశారు.

బ్రహ్మంగారిమఠం : ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి బి.మఠంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

ప్రొద్దుటూరు : ప్రభుత్వం విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మన బడి నాడు-నేడు పథకం ద్వారా రూ.2కోట్లతో నిర్మించిన శ్రీవూటుకూరు వీరయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు. సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.



గోపవరం : జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నాయకులు, అధికారులు

కమిటీని రద్దు చేయాలి

ప్రొద్దుటూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కమిటీని రద్దు చేయాలని ధర్నా చేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బండ్ల జయరాజ్ మాట్లాడారు.